క్లుప్తంగా

కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలి



మామిడిపల్లిలో కేంద్రాన్ని ప్రారంభిస్తున్న సీఈవో

కోనరావుపేట: గ్రామాల్లో రైతుల కోసం ఏర్పాటు చేస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగపర్చుకోవాలని సింగిల్‌విండో సీఈవో దుమాల కేశవులు అన్నారు. మండలంలోని మామిడిపల్లి, మరిమడ్ల గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ రైతులకు మద్దతు ధర అందించేందుకు గ్రామాల్లోనే ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. అన్ని గ్రామాల రైతులు సద్వినియోగపర్చుకోవాలనికోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొక్కుల భారత, సింగిల్‌విండో వైస్‌చైర్మన్ అనుపాటి భూంరెడ్డి, డైరెక్టర్ ముత్యాల కిషన్‌రెడ్డి, రైతు నాయకులు పన్నాల లక్ష్మారెడ్డి, గుమ్మడి అమృతరావు, కులేరు రవి, మల్లయ్య, రైతులు పాల్గొన్నారు.

వీర్నపల్లిలో..

వీర్నపల్లి: మండల కేంద్రంతోపాటు, జవహర్ నాయక్ తండా, సీతారాంనాయక్ తండా గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ ఐలేని పాపారావు శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు తాము పండించిన పంటను దళారులకు అమ్మి మోసపోకుండా, ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోకి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం నర్సయ్య, సీఏలు పద్మ, నర్సవ్వ, రైతులు, మహిళలు, హమాలీలు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రంలో విచారణ

బోయినపల్లి: మండలంలోని తడగొండ అంగన్‌వాడీ కేంద్రం-1 టీచర్, ఆయాలపై వచ్చిన ఫిర్యాదులపై శుక్రవారం జిల్లా హార్టికల్చర్ అధికారి జ్యోతి ఆధ్వర్యంలో, జిల్లా అధికారులు విచారణ నిర్వహించారు. టీచర్, ఆయాల మధ్య సమన్వయ లోపంతో ఒకరిపై ఒకరు కొద్ది రోజులుగా ఫిర్యాదులు చేసుకున్నట్లు అధికారులు తెలిపారు. ఈ క్రమంలో విచారణకు ప్రత్యేకాధికారిగా జిల్లా హార్టికల్చర్ అధికారి జ్యోతిని కలెక్టర్ అనురాగ్‌జయంతి నియమించినట్లు అధికారులు తెలిపారు. గ్రామంలో విచారణ నిర్వహించి లబ్ధిదారులనుంచి వివరాలు నమోదు చేసుకున్నారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం, ఏసీడీపీవో సుచరిత పాల్గొన్నారు.

విద్యార్థుల వివరాల మార్పునకు అవకాశం

- సమగ్ర శిక్ష కో-ఆర్డినేటర్ శ్రీధర్

సిరిసిల్లఎడ్యుకేషన్: పదో తరగతి విద్యార్థుల వివరాలను యూడైస్ ప్లస్‌లో నమోదు చేసేందుకు, మార్పులు, చేర్పులు చేసేందుకు అవకాశాన్ని వినియోగించుకోవాలని సమగ్ర శిక్ష కోఆర్డినేటర్ శ్రీధర్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాల ఆధ్వర్యంలో విద్య అభ్యసిస్తున్న విద్యార్థుల నమోదును ఫారమ్-2, ఫారమ్-3 నమూనాలో పొందుపరిచి ఎంఈవో కార్యాలయంలో సంప్రదించాలన్నారు. ఈ నమోదు ప్రక్రియ వీలైనంత త్వరగా పూర్తిచేయాలని విద్యాలయాల నిర్వాహకులకు సూచించారు.

నెరవేరని అక్షర లక్ష్యం

- ముందుకు సాగని బడి పనులు
- ప్రజాప్రతినిధులే కాంట్రాక్టర్లు
- ఇబ్బందిపడుతున్న విద్యార్థులు

వేములవాడరూరల్: ప్రభుత్వ బడులను చక్కదిద్దేందుకు ప్రభుత్వం మన ఊరు, మన బడి కింద ప్రత్యేకంగా నిధులు మంజూరు చేసింది. సంవత్సరం క్రితం మొదటి విడతలో కొన్ని పాఠశాలలను ఎంపిక చేసి వాటికి నిధులు మంజూరు చేసింది. కానీ చాలా పాఠశాలల్లో పనులు ప్రారంభించినప్పటికీ ఇప్పటికీ ఇంకా పనులు తుది దశకు చేరుకోలేదు. కొన్ని పాఠశాలల్లో కొంతవరకు పనులు పూర్తయినా, కొన్ని పాఠశాలల్లో మాత్రం నేటికీ పనులు ప్రారంభించలేదు. ఈ పాఠశాలలకు పలు విభాగాలకు నిధులను కేటాయించిన ప్రభుత్వం పనులు మాత్రం ఎస్మెమ్సీ చైర్మన్‌ల ఆధ్వర్యంలో ప్రజాప్రతినిధులు ఈ పనులను చేపడుతున్నారు.



ఫాజుల్‌నగర్ పాఠశాలలో ప్రారంభం కాని పనులు

చేయాల్సిన పనులు

వేములవాడ అర్బన్ మండలంలో 9 పాఠశాలలు, రూరల్ మండలంలో 15 పాఠశాలలను ఎంపిక చేసి పనులు చేస్తున్నారు. ఇందులో ప్రధానంగా వసతిగదులు, కరెంట్, నీటి సౌకర్యం, డైనింగ్ హాల్, క్లాస్ రూంలు, కిచెన్ షెడ్లు, బాత్‌రూంలు, కంపౌండ్‌వాల్, స్కూల్‌కు పెయింటింగ్, విద్యార్థులకు టేబుళ్లు తదితర వాటిని ఏర్పాటు చేయాలి. మండలంలో కొన్ని పాఠశాలల్లో కొంతవరకు పనులు జరిగినప్పటికీ మిగతా పాఠశాలల్లో మాత్రం ఇంకా పనులు చేస్తున్నారు.

ప్రజాప్రతినిధులే కాంట్రాక్టర్లు

మన ఊరు మన బడి కింద ఎంపికైన పాఠశాలల పనులను సకాలంలో పూర్తిచేయాలని జిల్లా అధికారులు పలు సందర్భాల్లో తనిఖీలు నిర్వహించి సంబంధిత ప్రజాప్రతినిధులకు, కాంట్రాక్టర్లకు ఆదేశాలు కూడా జారీ చేశారు. అయినప్పటికీ ఇంకా పనులు పూర్తి కాలేదు. దీంతో అదే పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు వసతి గదులు లేక ఇబ్బంది పడుతున్నారు. పనులు చేయాల్సింది ప్రజాప్రతినిధులే కనుక అధికారులు కూడా ఎలాంటి చర్యలు తీసుకోక ఆదేశాలతోనే సరిపెట్టడంతో సదరు ప్రజాప్రతినిధులు పనుల్లో నిర్లక్ష్యం చూపుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి.

ఇసుక కొరతనే కారణం



మన ఊరు, మన బడి కింద ఎంపికైన పాఠశాలకు పనులు చేసేందుకు సిద్ధంగా ఉన్నాం. దానికి కావాల్సిన సామగ్రిని కూడా ఇప్పించడం జరిగింది. కానీ ఇసుక కొరత ఉండడం వల్ల పనులు జరగడం లేదు. త్వరలోనే పూర్తి చేస్తాం.

– నాగుల వేణుగోపాల్, సర్పంచ్, ఫాజుల్‌నగర్

అధికారులు పట్టించుకోరు



ఫాజుల్‌నగర్ ప్రభుత్వ పాఠశాలను మన ఊరు మన బడి కింద ఎంపిక చేశారు. కానీ ఇప్పటి వరకు పనులు మాత్రం ప్రారంభించలేదు. దుమ్ము ధూళితో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడంలేదు.

– ఏదుమ్యాకల మధుకర్, ఫాజుల్‌నగర్

తుది దశకు చేరాయి



వేములవాడ రూరల్, అర్బన్ మండలాల్లో మన ఊరు, మన బడి కింద జరుగుతున్న పనులు దాదాపు తుది దశకు చేరాయి. చిన్న చిన్న కారణాలతో కొన్ని ప్రాంతాల్లో పనులు ఆలస్యంగా జరిగాయి. కానీ ఇప్పుడు ప్రస్తుతం అన్ని పనులు దగ్గర పడ్డాయి.

– శ్రీధర్‌కుమార్, జిల్లా కో–ఆర్డినేటర్, సమగ్ర శిక్ష

సమాచారం

7న రాజన్న హుండీ లెక్కింపు

వేములవాడ: వేములవాడ రాజన్న హుండీ ఆదాయాన్ని ఈనెల 7న స్వామి వారి ఓపెన్ బ్లో ఉదయం 8 గంటల నుంచి లెక్కిస్తున్నట్లు ఈవో కృష్ణప్రసాద్ శుక్రవారం తెలిపారు. అధికారులు, సిబ్బంది సకాలంలో హాజరు కావాలని ఈవో ఆదేశించారు.

దివ్యాంగ నిరుద్యోగ యువతకు ఉపాధి శిక్షణ

సిరిసిల్లకల్చరల్: స్వామి రామానంద తీర్థ గ్రామీణ సంస్థ సారథ్యంలో దివ్యాంగులైన నిరుద్యోగ యువతకు ఉపాధినిచ్చే పలు కోర్సుల్లో ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు సంస్థ డైరెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు. సెల్‌ఫోన్ రిపేర్, హోమ్ అప్లియెన్సెస్ రిపేర్, డీటీపీ, ఎకౌంట్స్ అసిస్టెంట్, కంప్యూటర్ హార్డ్‌వేర్ అసిస్టెంట్, హ్యాండ్ ఎంబ్రాయిడరీ, జర్దోసి వంటి ఉపాధి కల్పించే కోర్సుల్లో రెండు నెలల శిక్షణ ఇస్తామన్నారు. కనీసం పదో తరగతి ఉత్తీర్ణులై 18 నుంచి 30 ఏళ్లలోపు గల యువతీ యువకులు శిక్షణకు అర్హులుగా పేర్కొన్నారు. ఆసక్తి గల వారు తమ బయోడేటా, విద్యార్హతల జిరాక్స్ ప్రతులతో యాదాద్రి భువనగిరి జిల్లా జలాల్‌పూర్‌లోని సంస్థ కార్యాలయంలో ఈ నెల 15న నేరుగా హాజరు కావాలన్నారు. పూర్తి వివరాల కోసం 91339 08000 సెల్ నెంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

అరుణాచల గిరి ప్రదక్షిణకు ఆర్టీసీ బస్సు

వేములవాడఅర్బన్: వేములవాడ ఆర్టీసీ డిపో నుంచి ఈ నెల 27న తమిళనాడులోని అరుణాచలగిరి ప్రదక్షిణకు సూపర్ లగ్జరీ బస్సును నడిపించనున్నట్లు వేములవాడ ఆర్టీసీ డిపో మేనేజర్ మురళీకృష్ణ తెలిపారు. అరుణాచల గిరి ప్రదర్శనకు టూర్ ప్యాకేజీ ధర ఒక్కరికి రూ.4,500 సంస్థ నిర్ణయించిందని తెలిపారు. ఈ టూర్ ప్యాకేజీని సంస్థ అధికారిక వెబ్ సైట్ tsrtconline.in లో ముందస్తు రిజర్వేషన్ చేసుకోవాలన్నారు. పూర్తి సమాచారం కోసం 99592 25926, 73828 51826 ఫోన్ నెంబర్లను సంప్రదించాలన్నారు.

సిరిసిల్లలో ఉచిత యోగా

సిరిసిల్లటౌన్: పతంజలి యోగా కేంద్రం, తపోవన యోగ ఆధ్వర్యంలో నవంబర్ 6 నుంచి 10 వరకు సిరిసిల్లలో ఉచిత యోగా శిక్షణ నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు ఆడెపు రేవంత్, ఎలిగేటి కృష్ణలు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గాంధీనగర్ చైతన్య భారత్ ఇంగ్లిష్ మీడియం స్కూల్‌లో ఉదయం 5.45 నుంచి 7.15 వరకు క్లాసులు జరుగుతాయన్నారు. వివరాలకు 99633 38212, 99496 04605 ఫోన్ నెంబర్లలో సంప్రదించవచ్చన్నారు.

అభివృద్ధిని చూసి ఆశీర్వదించండి

- బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు ఆగయ్య
- నారాయణపూర్‌లో ప్రచారం



ప్రచారం చేస్తున్న ఆగయ్య, నాయకులు

ఎల్లారెడ్డిపేట: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేసిన అభివృద్ధిని చూసి ఈ ఎన్నికల్లో మంత్రి కేటీఆర్‌ను మరోసారి భారీ మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య అన్నారు. ఎల్లారెడ్డిపేట మండలం నారాయణపూర్‌లో శుక్రవారం ఆయన ఇంటింటా తిరుగుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందన్నారు. కాంగ్రెస్‌కు ఓటేస్తే రాష్ట్రం అంధకారంగా మారుతుందన్నారు. కేటీఆర్‌కు అవకాశం ఇస్తే మిగిలిన అభివృద్ధి పనులు పూర్తి చేసుకునే అవకాశం ఉంటుందన్నారు. ఈ నెల 6న ఎల్లారెడ్డిపేటలో ఏర్పాటు చేసిన యువ ఆత్మీయ సమ్మేళనానికి యువత పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ పిల్లి రేణుక, జెడ్పీటీసీ చీటీ లక్ష్మణ్‌రావు, ఏఎంసీ చైర్మన్ ఎలుసాని మోహన్‌కుమార్, సింగిల్‌విండో చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు కృష్ణహరి, సర్పంచ్ లక్ష్మి, ఎంపీటీసీ అపెరా సుల్తానా, నాయకులు పాల్గొన్నారు.

ప్రజల సంక్షేమమే బీఆర్ఎస్ ధ్యేయం



రత్నంపేటలో బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం

బోయినపల్లి: మండలంలోని మల్కాపూర్, రత్నంపేట గ్రామాల్లో డీసీఎమ్మెస్ మాజీ చైర్మన్ ముదుగంటి సురేందర్‌రెడ్డి, సీనియర్ నాయకులు చెన్నాడి అమిత్‌కుమార్ శుక్రవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు ఎంపీపీ పర్లపల్లి వేణుగోపాల్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కత్తెరపాక కొండయ్య సర్పంచులు కోరెపు నరేశ్, రంగి రేణుక, వైస్ ఎంపీపీ నాగయ్య, ప్యాక్స్ చైర్మన్ తీపిరెడ్డి కిషన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిన ధర్మారం సర్పంచ్



ధర్మారం సర్పంచ్ అరుణకు కండువా కప్పుతున్న వేములవాడ బీఆర్ఎస్ అభ్యర్థి లక్ష్మీనర్సింహారావు

కోనరావుపేట: మండలం ధర్మారం గ్రామ సర్పంచ్ గున్నాల అరుణ శుక్రవారం బీఆర్ఎస్‌లో చేరారు. వేములవాడలోని చల్మెడ లక్ష్మీనర్సింహారావు నివాసంలో పార్టీలో చేరారు. వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో జెడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ, సర్పంచ్ సురేశ్‌యాదవ్, బీఆర్ఎస్ నాయకులు కొమ్ము ఎల్లయ్య, ఇస్కిల్ల మల్లేశం, గున్నాల లక్ష్మణ్, పోకల సంతోష్, ప్రశాంత్, గోపి పాల్గొన్నారు.

‘ఆది’కి మద్దతుగా కాపు కుల సంఘాల తీర్మానం



ఆదికి మద్దతు చేస్తామని అభివాదం చేస్తున్న సంఘాల సభ్యులు

రుద్రంగి: కాంగ్రెస్ పార్టీ వేములవాడ అభ్యర్థి ఆది శ్రీనివాస్‌కు మద్దతిస్తున్నట్లు మండల కేంద్రానికి చెందిన కాపు కుల సంఘాల కుటుంబాలు శుక్రవారం ఏకగ్రీవంగా తీర్మానించి, పార్టీ నాయకులకు తీర్మాన ప్రతిని అందజేశారు. అనంతరం ఆదికి మద్దతిస్తామని ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో శ్రీ లక్ష్మీనరసింహ, శ్రీ రాజరాజేశ్వర, శ్రీ ఆది లక్ష్మి, పటేల్ యూత్ కాపు సంఘాల సభ్యులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

ఎన్ఆర్ఐ తోట రామ్‌కుమార్ మద్దతు కోరిన ‘ఆది’



ఎన్ఆర్ఐ తోట రామ్‌కుమార్‌తో కరచాలనం చేస్తున్న ఆది శ్రీనివాస్

వేములవాడ: అసెంబ్లీ ఎన్నికల్లో తన సంపూర్ణ మద్దతు నివ్వాలని కాంగ్రెస్ అభ్యర్థి ఆది శ్రీనివాస్ ప్రముఖ ఎన్ఆర్ఐ తోట రామ్‌కుమార్‌ను పట్టణంలోని ఆయన నివాసంలో శుక్రవారం మర్యాదపూర్వకంగా కలుసుకుని విజ్ఞప్తి చేశారు.

ఆరు గ్యారంటీలతో కాంగ్రెస్ ప్రచారం



ముస్తాబాద్‌లో ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

ఎల్లారెడ్డిపేట: కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఇచ్చిన ఆరు గ్యారంటీలతో ఆ ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి పందిర్ల లింగంగౌడ్ అన్నారు. ఎల్లారెడ్డిపేట మండలం రాచర్లతిమ్మాపూర్ గ్రామంలో మేనిఫెస్టోకు సంబంధించిన కరపత్రాలను శుక్రవారం ఇంటింటికి పంపిణీ చేసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తెలంగాణ ఉద్యమకారుడు కేకే మహేందర్‌రెడ్డికి ఓటు వేసి గెలిపించాలని కోరారు. అవినీతి బీఆర్ఎస్ కుటుంబ పాలనకు ప్రజలు ఓటు అనే ఆయుధంతో బుద్ధి చెప్పాలన్నారు. కాంగ్రెస్‌తోనే నిరుపేదలకు లబ్ధి చేకూరుతుందన్నారు. కార్యక్రమంలో నాయకులు రాజునాయక్, రాజేందర్, బాబా, బాబు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ముస్తాబాద్: ముస్తాబాద్, ఆవునూర్, నామాపూర్ గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు యెల్ల బాల్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు శుక్రవారం ప్రచారం చేశారు. కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి మిర్యాల్‌కార్ శ్రీనివాస్, కొండం రాజిరెడ్డి, రమేశ్, రాజనర్సు, కొండయ్య, అనిల్, బాల్‌రెడ్డి, బాలరాజు, నవీన్, వంశీ, ప్రవీణ్, భరత్, సాయి పాల్గొన్నారు.

ఆలయంలో దొంగతనం చేసిన వ్యక్తికి ఏడాది జైలు

సిరిసిల్లక్రైం: రుద్రంగి మండలం గాయత్రి గుట్ట తండా పరిధిలోని శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయంలో హుండీ దొంగతనానికి పాల్పడిన వ్యక్తికి ఏడాది జైలు శిక్షతోపాటు రూ.200 జరిమాన విధిస్తూ సిరిసిల్ల న్యాయమూర్తి ప్రవీణ్ శుక్రవారం తీర్పు ఇచ్చినట్లు ఎస్ఐ రాజేశ్ తెలిపారు. ఆగస్టులో గుర్తు తెలియని వ్యక్తులు హుండీ ఎత్తుకుపోయినట్లు ఆలయ పూజారి కూర్మాచలం సత్యనారాయణ స్థానిక పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, పోలీసులు దర్యాప్తు చేసి తంగళ్లపల్లి మండలానికి చెందిన సూర దేవేందర్ పట్టుకుని అరెస్టు చేసి రిమాండ్ తరలించి, వేములవాడ కోర్టులో చార్జ్‌షీట్ వేశారు. నేరం రుజువు కావడంతో జైలుశిక్ష విధించినట్లు తెలిపారు.

బైకుల దొంగకు మూడు నెలలు

వేములవాడ: వేములవాడ పట్టణంలోని తిప్పాపూర్ బస్టాండ్, బద్దిపోచమ్మ ఆలయం వద్ద పార్క్ చేసిన ద్విచక్ర వాహనాలు దొంగతనానికి పాల్పడిన సంపంగి మైసయ్యకు మూడు నెలల జైలు శిక్ష విధిస్తూ సిరిసిల్ల ప్రిన్సిపల్ జ్యుడిషియల్ ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ ప్రవీణ్ తీర్పు ఇచ్చినట్లు టౌన్ సీఐ కరుణాకర్ తెలిపారు. అడిగొప్పుల సుధీర్, భూక్యరాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు వేములవాడ ఎస్సై రమేశ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారని, నేరము రుజువు కావడంతో శిక్ష విధించినట్లు తెలిపారు.

సైబర్ నేరాలపై అప్రమత్తం

ఎల్లారెడ్డిపేట: సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని ఎల్లారెడ్డిపేట సీఐ శశిధర్‌రెడ్డి, ఎస్సై రమాకాంత్ కోరారు. ఎల్లారెడ్డిపేటలోని అంబేడ్కర్‌చౌరస్తాలో శుక్రవారం రాత్రి పోలీస్ కమ్యూనిటీ సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ యువత మత్తుపదార్థాలు, గంజాయి, నాటుసారాకు బానిస కావొద్దని కోరారు. మహిళలపై అసభ్యంగా ప్రవర్తిస్తే షీటీమ్ సభ్యులను సంప్రదించాలని సూచించారు. ఆపద సమయంలో డయల్ 100కు ఫోన్ చేయాలన్నారు.

గడప గడపకూ బీజేపీ ప్రచారం



ప్రచారంలో పాల్గొన్న వికాస్‌రావు

వేములవాడరూరల్: మండలంలోని మల్లారం, హన్మాజిపేట గ్రామాల్లో బీజేపీ నేత చెన్నమనేని వికాస్‌రావు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీకి ఓటు వేసి గెలిపించాలని కోరారు. బీజేపీతోనే పేద ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. అనేక సంక్షేమ పథకాలు బీజేపీ ప్రభుత్వం ప్రవేశపెట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు జక్కుల తిరుపతి, ప్రధాన కార్యదర్శి చెట్టిపల్లి రవికిషోర్, గ్రామస్తులు, నాయకులు పాల్గొన్నారు.

నేటి నుంచి సిరిసిల్లలో..

సిరిసిల్లటౌన్: నియోజకవర్గ ప్రజల కష్టాలు తెలుసుకోవాడానికి బీజేపీ అభ్యర్థిని రాణిరుద్రమ ఆధ్వర్యంలో శనివారం నుంచి గడప గడపకు వెళ్తున్నట్లు ఆ పార్టీ పట్టణ అధ్యక్షుడు నాగుల శ్రీనివాస్ తెలిపారు. శుక్రవారం సిరిసిల్ల ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉదయం 8 గంటలకు రగుడు చౌరస్తా నుంచి పాదయాత్ర ప్రారంభమై చంద్రంపేట, శ్రీనగర్‌కాలనీ, శాంతినగర్‌లో తిరుగుతారన్నారు. ప్రజల అవసరాలు తెలుసుకుని వారికి అనుకూలంగా పనిచేయడానికై పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున రావాలని కోరారు. నాయకులు కైలాష్ శిరస్వాల్, ఎనగంటి నరేశ్, సదానందం, రమేశ్, అర్జున్, శ్రీనివాస్, హరీశ్ పాల్గొన్నారు.

నామినేషన్ కేంద్రం వద్ద భారీ బందోబస్తు

వేములవాడ: వేములవాడ రిటర్నింగ్ అధికారి కార్యాలయం వద్ద శుక్రవారం పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించారు. మండల పరిషత్ ఆవరణను చదును చేసి బారికేడింగ్ చేశారు. ఉదయం 10 గంటల నుంచే అడిషనల్ ఎస్పీ చంద్రయ్య, డీఎస్పీ నాగేంద్రచారి బందోబస్తును స్వయంగా పర్యవేక్షించారు. అధికారులు, సిబ్బంది, నామినేషన్ దాఖలు చేసే వ్యక్తులను మాత్రమే కార్యాలయంలోకి అనుమతించారు. ప్రతి వ్యక్తిని క్షుణ్ణంగా పరిశీలించిన పిమ్మటే లోపలికి పంపించారు. సీఐలు కరుణాకర్, కృష్ణకుమార్, ఎస్సైలు మారుతి, మహేందర్ బందోబస్తు నిర్వహించారు.

వినోద్‌కుమార్ వాహనం తనిఖీ

బోయినపల్లి: కరీంనగర్ నుంచి వేములవాడ వెళ్తున్న ప్రణాళిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్ వాహనాలను కొదురుపాక చెక్‌పోస్టు వద్ద ఎన్నికల సిబ్బంది, పోలీసులు శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కారులో లోపల, డిక్కీలో సోదాలు చేశారు.

ప్రచారానికి ప్రత్యేక ‘టీ షర్టులు’

గంభీరావుపేట: బీఆర్ఎస్ కొత్త మ్యానిఫెస్టోలోని అంశాలతో కూడిన సంక్షేమ కార్యక్రమాలను టీ షర్టులపై ముద్రించిన టీ షర్టులను రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్ ఆవిష్కరించారు. గంభీరావుపేట మండల కేంద్రానికి చెందిన కేటీఆర్ సేన రాష్ట్ర అధ్యక్షుడు లక్కిరెడ్డి కమలాకర్‌రెడ్డి ఈ టీషర్టులను ముద్రించారు.

బీఆర్ఎస్ నాయకుల ఇంటింటి ప్రచారం



రాగట్లపల్లిలో ప్రచారం చేస్తున్న నాయకులు

గంభీరావుపేట: మండలంలోని గోరింటాల గ్రామంలో కేటీఆర్‌కు మద్దతుగా జెడ్పీటీసీ కొమిరిశెట్టి విజయ బీఆర్ఎస్ మ్యానిఫెస్టో ప్రతులతో ఇంటింటి ప్రచారం చేశారు. సర్పంచ్ అంజమ్మ, ఎంపీటీసీ అంజిరెడ్డి, బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు నరేందర్, మండల ఎంపీటీసీల ఫోరం మాజీ కన్వీనర్ లక్ష్మణ్, నాయకులు పాల్గొన్నారు.

వీర్నపల్లి: మండలంలోని వన్‌పల్లి, శాంతినగర్ గ్రామాల్లో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గుజ్జుల రాజిరెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ మాలోత్ భూల, జెడ్పీటీసీ గుగులోత్ కళావతి, సెస్ డైరెక్టర్ మాడుగుల మల్లేశం, నాయకులు పాల్గొన్నారు.

ముస్తాబాద్: మండలంలోని గూడెం, ఆవునూర్, కొండాపూర్, చీకోడు, ముస్తాబాద్ గ్రామాల్లో రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు కల్వకుంట్ల గోపాల్‌రావు శుక్రవారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. గూడెంలో గొల్ల కురుమలు బీఆర్ఎస్‌కు ఓట్లు వేస్తామని ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. జెడ్పీటీసీ నర్సయ్య, సెస్ డైరెక్టర్ అంజిరెడ్డి, ఏఎంసీ చైర్మన్ శ్రీనివాస్, పార్టీ మండల అధ్యక్షుడు సురేందర్‌రావు, పీఏసీఎస్ చైర్మన్ బాపురావు పాల్గొన్నారు.

పెద్దూరులో..

సిరిసిల్లఅర్బన్: సిరిసిల్ల మున్సిపల్ పరిధి 9వ వార్డు పెద్దూరులో 9వ వార్డు కౌన్సిలర్ లింగంపల్లి సత్యనారాయణ, సీనియర్ నాయకులు బొల్లి రాంమోహన్, సింగిల్ విండో చైర్మన్ బెజ్జారపు నారాయణ ప్రచారం చేశారు.

తంగళ్లపల్లి: మండలంలో నిర్వహించిన ప్రచారంలో ఎంపీపీ పడిగెల మానస, ఉపసర్పంచుల ఫోరం అధ్యక్షుడు పెద్దూరి తిరుపతి, సర్పంచ్ అంకారపు అనిత, ఎంపీటీసీ కోడి అంతయ్య, సింగిల్‌విండో వైస్‌చైర్మన్ వెంకట రమణారెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డిపేట: మండలం రాగట్లపల్లి, నారాయణపూర్, పదిర, రాచర్లగొల్లపల్లి గ్రామాల్లో జెడ్పీటీసీ చీటీ లక్ష్మణ్‌రావు, ఎంపీపీ పిల్లి రేణుక, ఏఎంసీ చైర్మన్ ఎలుసాని మోహన్‌కుమార్ శుక్రవారం ఎన్నికల ప్రచారం చేశారు. ఇంటింటా తిరుగుతూ సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. పార్టీ మండల అధ్యక్షుడు కృష్ణహరి, సింగిల్‌విండో చైర్మన్ కృష్ణారెడ్డి, బాల్‌రెడ్డి, పర్శరాములు, తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ చైర్‌పర్సన్ ప్రచారం

సిరిసిల్లటౌన్: సిరిసిల్లలోని పలువార్డుల్లో మహిళ కార్యకర్తలతో కలిసి మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ గడపగడపకు ప్రచారం చేశారు. సిరిసిల్ల అభివృద్ధిని వివరిస్తూ ఓటర్లను తనదైన శైలిలో ఆకట్టుకున్నారు. దార్ల కీర్తన, ఆడెపు సౌజన్య, దార్నం అరుణ, గుండ్లపెల్లి నీరజ పాల్గొన్నారు.

కేటీఆర్ గెలవాలని ప్రత్యేక పూజలు

తంగళ్లపల్లి: మండలంలోని ఇందిరమ్మకాలనీ గ్రామంలో పద్మశాలి సంఘం మండల అధ్యక్షుడు ఏఎంసీ డైరెక్టర్ బైరి రమేశ్ ఆధ్వర్యంలో సిరిసిల్ల నియోజకవర్గ ఎన్నికల్లో మంత్రి కేటీఆర్‌కు లక్ష ఓట్ల మెజారిటీ రావాలని గ్రామ పోచమ్మ ఆలయంలో శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ బైరి శ్రీవాణి, ఉప సర్పంచ్ సాయిరాం, నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లోకి చేరికలు



కాంగ్రెస్‌లో చేరిన నాయకులతో కేకే మహేందర్‌రెడ్డి

తంగళ్లపల్లి: మండలంలోని సారంపల్లి నుంచి 80 మంది, రామచంద్రాపూర్ నుంచి 20 మంది ఇతర పార్టీల నుంచి కాంగ్రెస్ సిరిసిల్ల ఇన్‌చార్జి కేకే మహేందర్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లోకి చేరారు. మండల అధ్యక్షుడు జాలగం ప్రవీణ్ టోని, రాజు, భరత్‌గౌడ్ పాల్గొన్నారు.

పొత్తూరులో..

తంగళ్లపల్లి: ఇల్లంతకుంట మండలం పొత్తూరు గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు సుమారు 50 మంది శుక్రవారం ఎంపీపీ వుట్కూరి వెంకటరమణరెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. రాములు, అరవింద్, అజయ్, పరుశురాం, రాజు, రాజయ్య, కురుమ రామయ్య, పందుగ కనకయ్య, భూమిరెడ్డి, గోపాల్ రెడ్డి, మల్లేశం, కనకయ్య, సత్తయ్య కుల సంఘాల నాయకులు చేరారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు భూంపెల్లి రాఘవరెడ్డి, మాజీ ఎంపీపీ గుడిసె అయిలయ్య, మానకొండూరు కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి పసుల వెంకన్న, మాజీ సర్పంచ్ ఆకుల సత్తయ్య పాల్గొన్నారు.